ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట,సెప్టెంబర్15: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలకు మాజీమంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాలికి ప్రేమ, సోదరాభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుంద న్నారు. తోటి వారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ,కరుణ సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవే రుతుందన్నారు. ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని సూచించారు.

గజ్వేల్‌లో గాయత్రీ మహాయజ్ఞం

ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న ఆర్య సమాజం నిర్వాహకులు

గజ్వేల్, సెప్టెంబర్ 15: ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని డాక్టర్ వాసవచారి దవాఖాన వద్ద గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అథితులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వాసవచారి, విశ్వరూపం, వెంకట్‌రెడ్డి, రాజరామ్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ దేవాలయంలో మంత్రి పూజలు

హుస్నాబాద్‌లో పూజలు చేస్తున్న మంతి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, సెప్టెంబర్ 15: హుస్నాబాద్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వస్తున్న మంత్రికి ఆలయ పూజారి పరమేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో మంత్రి ప్రత్యేక పూజాలు చేశారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం పట్టణంలోని వైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వనపర్తి టూ బైరాన్‌పల్లి

బైరాన్‌పల్లి బురుజు వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్15: వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లిలోని లిటిస్టార్స్ హైస్కూల్‌లో 8,9,10 తరగతులు చదువుతున్న సుమారు 150మంది విద్యార్థులు ఆ పాఠశాల కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, శేఖర్‌యాదవ్ నేతృత్వంలో తెలంగాణ చరిత్ర అధ్యాయన యాత్రలో భాగంగా తెలంగాణలో జరిగిన వివిధ పోరాటాలను తెలుసుకునేందుకు యాత్ర మొదలు పెట్టారు. మూడు రోజుల క్రితం జనగామ జిల్లాలోని దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్‌బందగి పుట్టిన ప్రదేశాలతో పాటు విస్నూర్ దొర గడీలను విద్యార్థులు సందర్శించారు. ఆదివారం రాత్రి ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి బురుజును సందర్శించి, రైతాంగ సాయుధపోరాటంలో అసువులు బాసిన 118 మంది అమరవీరులకు విద్యార్థులు నివాళులర్పించారు. బైరాన్‌పల్లిని సందర్శించిన విద్యార్థులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

హుస్నాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

హుస్నాబాద్, సెప్టెంబర్ 15: తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగాలు మరువ లేనివని, వారి స్ఫూర్తితో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాటం 76వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద గల అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మండలంలోని మహ్మదాపూర్ గుట్టల్లోని అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి సహా మరో 12మంది అమరవీరుల స్థూపం వరకు తరలి వెళ్లారు. స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో మంద పవన్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి, కేదారి, సత్యనారాయణ, సృజన్‌కుమార్, దయానందరెడ్డి, అశోక్, వనేశ్, జేరిపోతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములను కాపాడుకుంటాం

ఆలయ పరిసరాలను శుభ్రం చేయిస్తున్న చైర్మన్ చొప్పరి మల్లేశం

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్15: ఆక్రమణదారుల నుంచి బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ భూములను కాపాడుకుంటామని బెక్కల్ ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం అన్నారు. ఆదివారం బెక్కల్ రామలింగేశ్వర ఆలయం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని గ్రామస్తుల సహకారంతో తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలక్రమంలో ఆలయ భూములు అన్యాక్రాంతమైనట్లు తెలిపారు. గతంలో ఆలయానికి దాతలు ఇచ్చిన ఆలయ భూములు కొంతమంది అక్రమంగా పట్టా చేసుకున్నారని, సదరు పట్టాను రద్దు చేయాలని గ్రామస్తులమంతా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆలయ భూములను కాపాడుకోవడం గ్రామస్తులుగా తమ బాధ్యత అన్నారు. కార్యక్రమంలో శివరాత్రి సత్తయ్య, రావుల కమలాకర్, వొద్దుల సుదర్శన్, రావుల శ్యామ్, శేఖర్, చింతల వంశీ, శివరాత్రి యాదగిరి పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన

మందులు అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట, సెప్టెంబర్15: నీలకంఠ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన దంత వైద్యశిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు ప్రారంభించారు. కార్యక్రమంలో డా. శ్రీకాంత్, నర్సింహులు పాల్గొన్నారు.అనంతరం 24వవార్డులో శ్రీ సాయి విగ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో ఆమె పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

సీపీ డాక్టర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 15: గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత వాతావరణంలో వినాయక శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ నెల 16,17న జరుగనున్న గణేశ్ నిమజ్జన సందర్భంగా శోభాయాత్ర రూట్లు, కోమటిచెరువు, ఎర్రచెరువు, గజ్వేల్‌పట్టణంలో పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్‌లో ఊరచెరువు, దుబ్బాకలో రామసముద్రం, హుస్నాబాద్‌లో ఎల్లమ్మ చెరువు, చేర్యాల కుడి చెరువుల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్రలో డీజేల వినియోగంతో పాటు పటాకులు కాల్పడంపై నిషేధం విధించామన్నారు. శోభాయాత్ర, నిమజ్జన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వినాయక మండపాలన్నింటికి జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు.

గణనాథుడి దీవెనతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


చేర్యాలలో నవీన్‌ను సన్మానిస్తున్న జేఎస్ఆర్ టీం సభ్యులు

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 15: కష్టాలను తొలిగించే గణనాథుడి దీవెనతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపతో సమాజం బాగుండాలి, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులంతా సంతోషంగా ఉండాలనే లక్ష్యంతోనే పార్టీ కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు చెప్పారు. కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాల మధ్య నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ ఎంపీపీ లకావత్ మానస, మాజీ జడ్పీటీసీ భూక్యా మంగ, మార్కెట్ మాజీ చైర్మన్లు రజనీతిరుపతిరెడ్డి, కాసర్ల అశోక్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు వాల సుప్రజనవీన్, వంగ వెంకట్రామిరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, కన్నోజు రామకృష్ణ, పెసరు సాంబరాజు, కొడముంజ రమేశ్, మ్యాక నారాయణ, యాటకార్ల స్వరూప, గద్దల రమేశ్, పూదరి రవీందర్, గడ్డం సదానందం పాల్గొన్నారు.

గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు

గజ్వేల్, సెప్టెంబర్ 15: పట్టణంలోని భరత్‌నగర్ కాలనీలో సిరియూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం రాత్రి లక్షపుష్పార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ గుంటుక శిరీషారాజు పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, సెప్టెంబర్ 15 : విద్యతో పాటు ఆటల్లో రాణిస్తున్న యువకులను ఉల్లెంగల సేవా ట్రస్ట్ ప్రోత్సహిస్తుందని ఉల్లెంగల ఇన్ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ ఉల్లెంగల నవీన్ అన్నారు.పట్టణంలో జేఎస్ఆర్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం ఆయన సందర్శించడంతో యూత్ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ గోనే పల్లి మహేశ్ పాల్గొన్నారు.

గణపతి హోమం

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 15

కుకునూరుపల్లిలో గణపతి హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని హన్మాన్‌నగర్ పోచమ్మ ఆలయం వద్ద నందకిశోర్‌శర్మ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేదపండితులచే గణపతిహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందకిశోర్‌శర్మ మాట్లాడుతూ లోకకల్యాణార్థం గణపతి హోమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

కొమురవెల్లి క్షేత్రంలో భక్తుల రద్దీ

ఆలయ రాజగోపురం వద్ద భక్తుల రద్దీ

గంగరేగు చెట్టు వద్ద భక్తుల సందడి

చేర్యాల, సెప్టెంబర్ 15 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికీ పలు ప్రాంతాలకు చెందిన భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 12వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశర్మ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. మల్లన్న ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లకు సన్మానం

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మునీర్

జగదేవపూర్, సెప్టెంబర్15: గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన గొల్లపల్లికి చెందిన వంటేరు నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లను ఆదివారం మాజీ కోఆప్షన్ సభ్యుడు మునీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు జగదేవ్‌పూర్‌లో శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు గుబ్బశ్రీనివాస్,గాల్‌రెడ్డి సముద్రాల హరినాథ్, భాస్కర్‌రెడ్డి, ధర్మారం మల్లేశం, కరుణాకర్, చంద్రశేఖర్, అమరరాము పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 15 : కరీంనగర్‌లో ఆదివారం జరిగిన అండర్-12 ఆలిండియా ఓపెన్ చాంపియన్‌షిప్ కరాటేలో కొండపాక మండలం దుద్దెడ సాయికృప హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఏడో తరగతి చదువుతున్న అభిజ్ఞ, నిరూపంగౌడ్ బంగారు పతకాలు గెలుచుకోగా మరో విద్యార్థి అవంతిక వెండి పతకం, ఆరో తరగతి చదువుతున్న అస్మిత కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. జాతీయ స్థాయి కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను టీచర్లు అభినందించారు.

మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు

గురువన్నపేటలో స్పీడ్ బ్రేకర్‌ను పరిశీలిస్తున్న కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్

కొమురవెల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద గతంలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. ప్రమాదాల నివారణ కోసం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఆలకుంట బాలమల్లు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించారు. ఆదివారం స్పీడ్ బ్రేకర్స్‌ను కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్ పరిశీలించారు. స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించడంపై పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

వినాయక మండపానికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

ములుగు, సెప్టెంబర్ 15 : వినాయక మండపానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన మండలంలోని దాసర్లపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలోని దళితవాడలో యువకులు వినాయక చవితిని పురస్కరించుకొని వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించి పూజిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మండపానికి నిప్పంటించి కాల్చివేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. దళిత సంఘాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బస్సు సౌకర్యం పునరుద్ధరణకు అధికారుల హామీ

ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న సీఐ లతీఫ్, ఎస్సై రఘుపతి

రాయపోల్, సెప్టెంబర్ 15 : గజ్వేల్ నుంచి రాయపోల్ మండలంలోని సయ్యద్‌నగర్, రామారం, గొల్లపల్లి గ్రామాల మీదుగా ఇందుప్రియాల్ వరకు వెళ్లే ఆర్టీసీ బస్సు కొన్ని రోజులుగా నిలిచిపోయింది. రెండు రోజుల క్రితం ఆయా గ్రామాల విద్యార్థులు, గ్రామస్తులు బస్సు కోసం గుర్రాల సోప వద్ద ధర్నా చేసిన వార్త నమస్తేతెలంగాణలో ప్రచురితమైంది. ఆదివారం తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో రాయపోల్ ఎస్సై రఘుపతి,సిబ్బంది, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్‌శర్మ, రోడ్డు కాంట్రాక్టర్ రమేశ్‌రావు, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. సీఐ సూచన మేరకు మూడు రోజుల్లో బస్సు సౌకర్యం పునరుద్ధరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఎం బాబునాయక్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇంజినీర్లకు సన్మానం

సన్మానం పొందిన ఇంజినీర్లు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 15 : సిద్దిపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డేను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బలరామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ శ్రీనివాస్,అన్నమయ్య,మురళి,సూపరింటెండెంట్ సాయిబాబాలకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వాణి, వీరేశం పాల్గొన్నారు.

ఆ వాటర్ తాగితే అంతే సంగతులు

- పర్యవేక్షణ కరువైన వాటర్‌ప్లాంట్
- తుప్పు పట్టిన యంత్రాలు
- పట్టించుకోని మహిళా సంఘాలు

తుప్పు పట్టిన నీటిని శుద్ధి చేసే సిలిండర్లు

పగుళ్లు ఏర్పడిన నీటిని నిల్వ చేసే డ్రమ్ములు

చేర్యాల, సెప్టెంబర్ 15 : మినరల్ వాటర్ ప్లాంట్ నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటామనే ధీమాతో గ్రామాల్లోని ప్రజలు ఎక్కువగా వాటర్ ప్లాంట్ నీటిని వినియోగిస్తున్నారు.దీంతో వివిధ గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం, యువజన సంఘాలు మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించారు.ఇదే క్రమంలో మండలంలోని ఆకునూరులో మూడేండ్ల క్రితం ఓ స్వచ్ఛంద సంస్థ ప్రజల భాగస్వామ్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు కార్డులను సైతం అందించి పర్యవేక్షణను గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులకు అప్పగించింది. నీటిని వినియోగించే వారు క్యాన్‌కు రూ.3 చెల్లించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు బాగానే ఉంది. ప్లాంట్‌లోని సిలిండర్లు, డ్రమ్ములు తుప్పు పట్టిపోగా, ఏటా ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసే మెమెరీలు, సిలిండర్లలో బొగ్గు, ఇసుకను మార్చాల్సి ఉంటుంది కానీ వాటిని నిర్వాహకులు గత సంవత్సరం నుంచి ప్లాంట్‌లో ఎలాంటి మరమ్మతులు చేయకుండా నీటిని నామమాత్రంగా శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు.ప్రజలకు శుద్ధి చేసిన జలాలను తక్కువ ధరకు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలనే నిర్ణయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ పట్టింపు లేకపోవడంతో ప్రజల ఆరోగ్యాలకు ముప్పు వచ్చే అవకాశం ఏర్పడింది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్‌లోని యంత్రాలు తదితర వస్తువులను మరమ్మతు చేయించడంతో పాటు నిర్వహణ బాధ్యతలను అనుభవం ఉన్న వ్యక్తులకు అప్పగించాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.దీనికి తోడుగా ప్లాంట్ నిర్వహణ వల్ల వచ్చిన ఆదాయం, వ్యయాలను సైతం లెక్కలు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

చేర్యాల, సెప్టెంబర్ 15 : ఏపీ హోం శాఖ మంత్రి, సినీ హీరో పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోనాలుగు రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆరు టీంలు తలపడగా గబ్బర్‌సింగ్ టీం విజయం సాధించింది.శనివారం రాత్రి పోటీల ముగింపు సందర్భంగా గబ్బర్‌సింగ్ టీం బహుమతి అందుకుంది. మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బుట్టి హరీశ్, నాయకులు ఎండీ అన్వర్, నాని, కరుణాకర్, నర్సింహులు, పిల్లి ఆనంద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్15: గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు, జాలపల్లి మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్ అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎక్కడి చెత్తా అక్కడే అన్న చందంగా రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోతున్నా శుభ్రం చేసే పరిస్థితులు లేవన్నారు. గ్రామ పంచాయతీల ట్రాక్టర్లకు డీజిల్ పోయలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. వర్షాకాలంలో కూడా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తుతుందన్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో నీరంతా రోడ్లపై ఏరులై పారుతుందన్నారు గ్రామాల్లో దోమలు, ఈగల బెడద పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్15: ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న బాలయ్య భార్య సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలి కుటుంబానికి గతంలో పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హెచ్ఎం శాగ కైలాసం, ఉపాధ్యాయులు కె. శ్రీధర్, సత్తయ్య, సుజాత, శ్వేత పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చేర్యాల, సెప్టెంబర్ 15 : మండలంలోని చిట్యాల గ్రామ వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం చేర్యాల పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. కొన్ని రోజులుగా వాగు నుంచి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు మండలంలోని తాడూరు, కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లి శివారులో ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌ను పీఎస్‌కు పోలీసులు మరో డ్రైవర్ సహాయం తీసుకుని ట్రాక్టర్‌ను తీసుకువస్తుండగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి సురేందర్ ట్రాక్టర్ వద్దకు వచ్చి తాను ట్రాక్టర్ నడుపుతానని నమ్మబలికి కొంత దూరం ఇసుక ట్రాక్టర్‌ను నడిపించాడు. తాడూరు వాగు దాటగానే ఒక్కసారిగా రోడ్డు పక్కనే ఉన్న పొలంలోకి ట్రాక్టర్‌ను పోనిచ్చి తాళాలను దూరంగా విసిరివేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

వర్గీకరణను అడ్డుకుంటాం

సిద్దిపేట,సెప్టెంబర్15: మాల ఉపకులాలు ఏకమై వర్గీకరణను అడ్డుకుంటామని వర్గీకరణ పోరాట సమితి నాయకులు సత్తయ్య, శ్రీరాములు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం లింగారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిట